# మళ్లీ బీఆర్‌ఎస్‌దే అధికారం

**భారీ మెజార్టీతో గెలిపించు మల్లన్నస్వామి**

- నూతన్‌కల్‌లో మల్లికార్జున స్వామిని దర్శించుకున్న మంత్రి
- బీ ఫాం స్వామి వారి ఎదుట సమర్పించి ప్రత్యేక పూజలు

మేడ్చల్ రూరల్, అక్టోబర్ 16 : మేడ్చల్ మండలం నూతన్‌కల్ గ్రామంలో సోమవారం నిర్వహించిన మల్లన్న జాతరలో కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా బీ ఫామ్ అందుకున్న మంత్రి నేరుగా నూతన్‌కల్ గ్రామానికి చేరుకొని మల్లికార్జున స్వామి ఆలయంలో పూజలు జరిపారు. ఈ సందర్భంగా స్వామి వారి ఎదుట బీ ఫాం సమర్పించి, భారీ మెజార్టీతో గెలిపించాలని వేడుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి ఒడి బియ్యం, కానుకలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఎన్నో ఏండ్లుగా కొనసాగుతున్న ఆలయ భూ సమస్యను పరిష్కరించి అడ్డంకులు లేకుండా చేసిన మంత్రి మల్లారెడ్డికి గ్రామ యాదవ సంఘం సభ్యులు స్వాగతం పలికి గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి డోలు వాయించి గ్రామస్తులను ఉత్సాహపరిచారు. అనంతరం మల్లారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్‌ఎస్ పార్టీ మరోమారు గెలుపొంది ప్రభుత్వం చేపట్టడం తథ్యమని అన్నారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టోతో ప్రతిపక్ష పార్టీల గుండెల్లో రైలు పరుగెడుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మేడ్చల్ నియోజకవర్గం ఇన్‌చార్జి మహేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ యాదవ్, సర్పంచ్ కవిత జీవన్, డబిల్‌పూర్ పీఏసీఎస్ చైర్మన్ సురేశ్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, రాజమల్లారెడ్డి, భాగ్యరెడ్డి, భాస్కర్, జీవన్, యూనుస్‌పాష, రమాదేవి, యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



మేడ్చల్ మండలంలోని నూతన్‌కల్ గ్రామంలో మల్లికార్జున స్వామి ఎదుట బీ ఫాం సమర్పించి పూజలు నిర్వహిస్తున్న మంత్రి మల్లారెడ్డి

## ప్రభుత్వంలో మంచి స్థానం కల్పిస్తా

**బాగ్‌అంబర్‌పేట డివిజన్ కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి దంపతులకు సీఎం కేసీఆర్ భరోసా**



ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌తో కలిసి సీఎం కేసీఆర్‌ను కలిసిన బాగ్‌అంబర్‌పేట డివిజన్ కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి దంపతులు

అంబర్‌పేట, అక్టోబర్ 16 : ప్రభుత్వంలో మంచి స్థానం కల్పించి మీ గౌరవాన్ని కాపాడుతానని బాగ్‌అంబర్‌పేట డివిజన్ కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి దంపతులకు సీఎం కేసీఆర్ భరోసా ఇచ్చారు. ఇటీవల బీజేపీకి రాజీనామా చేసిన కార్పొరేటర్ బి.పద్మ, ఆమె భర్త బి.వెంకటరెడ్డి బీఆర్‌ఎస్ పార్టీలో చేశారు. ఆ సమయంలో సీఎం కేసీఆర్‌ను కలువలేకపోయారు. సోమవారం ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌తో కలిసి పద్మావెంకటరెడ్డి దంపతులు సీఎం కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలువగా.. వారికి భరోసా ఇచ్చినట్లు తెలిపారు.

## ఐఐసీటీ సైంటిస్ట్ డా.గిరిబాబుకు ఎంఆర్‌ఎస్‌ఐ మెడల్

సిటీబ్యూరో, అక్టోబర్ 16(నమస్తే తెలంగాణ) : ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీకి చెందిన ప్రిన్సిపల్ సైంటిస్ట్ డా.ఎల్. గిరిబాబు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు ఉన్న ఎంఆర్‌ఎస్‌ఐ మెడల్‌ను అందుకోనున్నారు. ఐఐసీటీ కేంద్రంగా పాలిమర్స్ అండ్ ఫంక్షనల్ విభాగానికి బాధ్యతలు వహిస్తూ పలు కీలకమైన పరిశోధనలకు ప్రాతినిధ్యం వహించారు. నానో మెటీరియల్స్, సోలార్ సెల్స్, క్యాన్సర్ చికిత్సలో వినియోగించే ఫొటో డైనమిక్ టెక్నాలజీలపై ఆయన పరిశోధనలు చేస్తుండగా.. ఇప్పటివరకు 280 పరిశోధన పత్రాలను అందించారు. కాగా ఆయన ఎంపికపై ఐఐసీటీ వర్గాలు హర్షం వ్యక్తం చేశాయి.

# సంస్థ బాగుంటేనే.. ఉద్యోగులు బాగుంటరు

- ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ ప్రభాకర్‌రావు
- విద్యుత్తు అకౌంట్స్ అధికారుల సంఘ భవనం ప్రారంభం
- సీఎం చెప్పినా నిధులు విడుదల కావడం లేదని ఆవేదన

హైదరాబాద్, అక్టోబర్ 16 (నమస్తే తెలంగాణ): తెలంగాణలోని విద్యుత్తు సంస్థలు అద్భుతంగా పనిచేస్తున్నాయని, జనరేషన్, ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ సహా అన్ని రంగాల్లోనూ గొప్ప పనితీరును కనబరుస్తున్నాయని ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ దేవులపల్లి ప్రభాకర్‌రావు పేర్కొన్నారు. ఇవి మరింత ముందుకు సాగేలా చూసుకోవాల్సిన బాధ్యత విద్యుత్తు ఉద్యోగులందరిపై ఉన్నదని తెలిపారు. సంస్థ బాగుంటేనే అందులోని ఉద్యోగులు బాగుంటారని స్పష్టం చేశారు. సోమవారం ఆయన ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ సీఎండీలు రఘుమారెడ్డి, గోపాల్‌రావు, జేఎండీ శ్రీనివాసరావుతో కలిసి మింట్ కాంపౌండ్‌లో నూతనంగా నిర్మించిన విద్యుత్తు అకౌంట్స్ అధికారుల సంఘం భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవులపల్లి ప్రభాకర్‌రావు మాట్లాడుతూ.. ప్రస్తుతం దేశంలోని అనేక రాష్ట్రాల్లో విద్యుత్తు కోతలు ఉన్నప్పటికీ తెలంగాణలో మాత్రం వాటి ఊసే లేదని, మన రాష్ట్రంలో అన్ని వర్గాలకు 24 గంటలూ నాణ్యమైన విద్యుత్తును అందజేస్తున్నామని తెలిపారు.



విద్యుత్తు అకౌంట్స్ అధికారుల సంఘ భవనం ప్రారంభించిన ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ ప్రభాకర్‌రావు, ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ సీఎండీలు రఘుమారెడ్డి, గోపాల్‌రావు, జేఎండీ శ్రీనివాసరావు, తదితరులు

ఇదంతా సీఎం కేసీఆర్ ముందుచూపుతోనే సాధ్యమైందని చెప్పారు.

### అడ్డంకులు సృష్టిస్తున్న కొందరు ఐఏఎస్‌లు

రాష్ట్రంలోని విద్యుత్తు సంస్థల ప్రగతిని కొందరు ఐఏఎస్ అధికారులు ఓర్వలేకపోతున్నారని, సీఎం కేసీఆర్ స్వయంగా చెప్పినా నిధులు విడుదల కావడం లేదని దేవులపల్లి ప్రభాకర్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. అద్భుతంగా ముందుకు సాగుతున్న విద్యుత్తు సంస్థలకు ఆర్థికంగా అడ్డంకులు కల్పించడం బాధాకరమని పేర్కొన్నారు. ఇది ఇలాగే కొనసాగితే రాష్ట్రంలో విద్యుత్తు నాణ్యత దెబ్బతినే అవకాశం ఉన్నదని స్పష్టం చేశారు. ఈ విషయాలను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రయత్నించినప్పటికీ ఎన్నికల నేపథ్యంలో ఆయన బిజీగా ఉండటంతో సాధ్యం కావడం లేదని తెలిపారు. కార్యక్రమంలో జెన్‌కో, ట్రాన్స్‌కో, ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ డైరెక్టర్లతోపాటు విద్యుత్తు అకౌంట్స్ అధికారుల సంఘం అధ్యక్షుడు అశోక్, ప్రధాన కార్యదర్శి అంజయ్య, నాసర్ షరీఫ్, వేణుబాబు, పరమేశ్, అనురాధ, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఇండో యూరోపియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ తెలంగాణ స్టేట్ కోఆర్డినేటర్‌గా నర్రా సుఖేందర్‌రెడ్డి



కాప్రా/మల్లాపూర్ , అక్టోబర్ 16 :అమీర్‌పేట్ హెచ్‌బీకాలనీకి చెందిన నర్రా సుఖేందర్ రెడ్డి ఇండో యూరోపియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ తెలంగాణ స్టేట్ కోఆర్డినేటర్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు ఇండో యూరోపియన్ చాంబర్ ఆఫ్ స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ సంస్థ ప్రధాన కార్యదర్శి లక్ష్మీ ఠాకూర్ సింఘాల్ సుఖేందర్‌రెడ్డిని కోఆర్డినేటర్‌గా నియమిస్తూ నియామక పత్రం జారీ చేశారు. నర్రా సుఖేందర్‌రెడ్డి ప్రస్తుతం భారత రక్షామంచ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా, నర్రా ఫౌండేషన్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు.


**HDFC BANK We understand your world HDFC బ్యాంక్ లిమిటెడ్**

**హెడ్ ఆఫీస్: HDFC** బ్యాంక్ హౌస్, సేనాపతి బపట్ మార్గ్, లోయర్ పరేల్ (వెస్ట్), ముంబయి, మహారాష్ట్ర-400 013.
**రీజినల్ ఆఫీస్: HDFC** బ్యాంక్ లిమిటెడ్, డిపార్ట్‌మెంట్ ఫర్ స్పెషల్ ఆపరేషన్స్, బ్యాంక్ హౌస్, ఇం.నెం. 6-3-246 మరియు 6-3-244/A, 3వ అంతస్తు, రొక్సానా పల్లాడియం, రోడ్ నెం. 1, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500 034.

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1)తో చదువబడే SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీస్**

**HDFC బ్యాంక్ లిమిటెడ్** నుండి వారు పొందిన రుణ సదుపాయం/లు తిరిగి చెల్లించుటలో విఫలమైన మరియు వారి రుణ ఖాతా **18-07-2023న నిరర్థక ఆస్తి (NPA)**గా వర్గీకరించబడిన దిగువ తెలిపిన రుణగ్రహీత(లు), హామీదారు(లు) మరియు తనఖాదారులకు ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద **HDFC బ్యాంక్ లిమిటెడ్** అధీకృత అధికారియగు దిగువ సంతకందారు, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ, చివరిగా తెలిసిన వారి చిరునామాలకు (సదరు నోటీసు) **07-10-2023న** సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద అధీకృత అధికారి డిమాండ్ నోటీసులు జారీ చేశారు. కానీ, వాటిలో కొన్ని అందజేయబడకుండా తిరిగి వచ్చినవి. అందువలన, వారికి ఈ బహిరంగ ప్రకటన ద్వారా దిగువ తెలిపిన రుణగ్రహీత(లు), హామీదారు(లు) & తనఖాదారులకు తెలియజేయడమైనది.

| రుణగ్రహీత/హామీదారు పేరు & చిరునామా/రుణ ఖాతా నెంబర్ | డిమాండ్ నోటీసు తేది & NPA తేదీతో మొత్తం |
|---|---|
| **1. M/s. వర్సిటీ ఇన్‌స్ట్రుమెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ (రుణగ్రహీత)**, ప్లాట్ నెం. 29B, రోడ్ నెం. 6, TSIIC హార్డ్‌వేర్ పార్క్, కొంగరావిర్యాల పోస్ట్, శంషాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి, తెలంగాణ-501 510. info@varsityinstruments.com. ఫోన్ నెం: +91 40-23458888, 8978855855, 9100001111. **మరియు: M/s. వర్సిటీ ఇన్‌స్ట్రుమెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్**, #25D, నికల్సన్ రోడ్, తాడ్‌బండ్, సికింద్రాబాద్, తెలంగాణ రాష్ట్రం-500 009, ఫోన్ నెం: +91 40-27954931, 8978855855, 9100001111.<br>**2. శ్రీ నిరంజన్ కందుకూరి (హామీదారు)**, P.No. 1-115/A-302, ఫార్చ్యూన్ టవర్స్, IOL పెట్రోల్ పంపు ప్రక్కన, మాధాపూర్, హైదరాబాద్-5000 081, తెలంగాణ రాష్ట్రం. ఫోన్ నెం: 8978855855, 9100001111.<br>**3. Ms. సుధారాణి కందుకూరి (హామీదారు)**, P.No. 1-115/A-302, ఫార్చ్యూన్ టవర్స్, IOL పెట్రోల్ పంపు ప్రక్కన, మాధాపూర్, హైదరాబాద్-500 081, తెలంగాణ రాష్ట్రం. ఫోన్ నెం: 8978855855, 9100001111.<br>M/s. వర్సిటీ ఇన్‌స్ట్రుమెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ వినియోగించుకున్న రుణసదుపాయాల రుణ ఖాతా నెంబర్లు:<br>0021012000563, 240LN08202620182, 021LN08202630042, 021LN08202630044, 021LN08202630041, 021LN08171090002, 021LN08202630043, 021LN06172080001, 021LN08202620005, 021LN06171560001, 021LN08202630015, 004LN65202520002, 49687275 మరియు 96302865. | **డిమాండ్ నోటీసు తేది: 07-10-2023,** డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం **రూ. 7,23,01,657.29 (ఏడు కోట్ల ఇరవై మూడు లక్షల ఒక వేయి ఆరు వందల యాభై ఏడు రూపాయల ఇరవై తొమ్మిది పైసలు మాత్రమే)** మరియు **31-07-2023** నుండి అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొ॥ వాటితో.<br>NPA తేది: **18-07-2023.** |

| క్ర.సం. | స్థిరాస్తి వివరణ | తనఖాదారు |
|---|---|---|
| 1 | **సేల్ డీడ్ నెం. 13408/2014 ఆఫ్ SRO L.B. నగర్:** సుమారు 7200 చదరపు అడుగుల A.C.C. రూఫ్‌తో నిర్మించిన ఇండస్ట్రియల్ షెడ్‌తోసహా రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం మండలం, రావిర్యాల గ్రామం, కాంచ ఇమరత్, సర్వే నెం. 1/1 లోకి వచ్చే ప్లాట్ నెం. 29-Bలో 3775 చ.మీటర్లు (ఎకరాలు 0.933) లేదా 4519 చ.గజాల విస్తీర్ణపు భూమి యావత్తూ. **సరిహద్దులు:** ఉత్తరం: ప్లాట్ నెం. 29-A, దక్షిణం: ప్లాట్ నెం. 29-C (ఫైర్ స్టేషన్), తూర్పు: హైదరాబాద్ జెమ్స్ సెజ్ లిమిటెడ్, పడమర: 24.5 చ.మీటర్ల వెడల్పు రోడ్. | **M/s వర్సిటీ ఇన్‌స్ట్రుమెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్** |
| 2 | **సేల్ డీడ్ నెం. 11269/2007 ఆఫ్ SRO రంగారెడ్డి (R.O):** తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం, మాధాపూర్ గ్రామం వద్దగల సర్వే నెం.లు 7, 8, 9, 11, 16 మరియు 48లో భాగం, 18,761 చ.గజాల మొత్తంలో 80 చ.గజాల భూమి అవిభాజ్య వాటాతోసహా ఫార్చ్యూన్ టవర్స్ 3వ అంతస్తులో "A" బ్లాక్‌లో 3120 చ.అడుగుల విస్తీర్ణం, ఆస్తి ఫ్లాట్ నెం. A-302 యావత్తూ మరియు **సరిహద్దులు:** ఉత్తరం: ఖాళీ, దక్షిణం: ఫ్లాట్ నెం. A-303, తూర్పు: ఖాళీ, పడమర: కారిడార్ & ఫ్లాట్ నెం. A-301. | **శ్రీ కందుకూరి నిరంజన్** |

ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీత, హామీదారు(లు) & తనఖాదారు(ల)ను కోరడమైనది, లేనియెడల SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(4) క్రింద 60 రోజులు దాటిన తరువాత తదుపరి చర్య తీసుకోబడును.
సెక్యూరిటీలను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి సదరు చట్టంలోని సెక్షన్ 13లో సబ్-సెక్షన్ 8లోని నిబంధనలను గమనించాల్సిందిగా రుణగ్రహీత(లు), హామీదారు(లు) & తనఖాదారు(లు)ను కోరడమైనది.

**తేది: 17-10-2023** **సం/- అధీకృత అధికారి**
**ప్రదేశం: హైదరాబాద్** **HDFC బ్యాంక్ లిమిటెడ్**



**यूनियन बैंक ऑफ इंडिया | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా | భారత ప్రభుత్వ రంగ సంస్థ**

**చర్లపల్లి శాఖ**
**ప్లాట్ నం. 29, EC నగర్ దగ్గర, ఫేజ్-II, IDA చర్లపల్లి, హైదరాబాద్-500051**

**{రూల్-8(1)} స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్లాట్ నం. 27, ఫేజ్-II, IDA చర్లపల్లి, హైదరాబాద్-500051 యొక్క అధీకృత అధికారియగు దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) యాక్ట్, 2002 (యాక్ట్ నం. 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో తెలుపబడిన మొత్తం **రూ. 47,82,706.18/-** (నలభై ఏడు లక్షల ఎనభై రెండు వేల ఏడు వందల ఆరు రూపాయల పద్దెనిమిది పైసలు మాత్రమే)లను తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీత M/s వెల్‌బి ఆగ్రో ఫుడ్ క్రానికల్స్, ప్రొప్రయిటర్: శ్రీ జోసెఫ్ పయస్ కాస్సీ, షెడ్ నం. 46/2, ప్లాట్ నం. 10, ఫేజ్ II, IDA చర్లపల్లి. హైదరాబాద్-500051 మరియు హామీదారు శ్రీ అబ్రహాం కాస్సీ తండ్రి రాజా రత్నం కాస్సీ, డి.నం. 1-5-50/302, విక్టరీ రెసిడెన్సీ, స్ట్రీట్ నం.8, సాయి పబ్లిక్ స్కూల్ దగ్గర, హబ్సిగూడ, హైదరాబాద్-500007 వారిని కోరుతూ 31.07.2023 తేదీగల డిమాండ్ నోటీసు జారీచేశారు.
రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాల్ని వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **12 అక్టోబర్ 2023**న స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.
సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవి జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరుపు ఏవేని లావాదేవీలు **రూ. 47,82,706.18** మరియు దానిపై వడ్డీ మొత్తం కొరకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చర్లపల్లి** ఛార్జికి లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు రుణగ్రహీతకు అందుబాటులో గల సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతకు తెలియజేయడమైనది.
**స్థిరాస్తి వివరణ: ఆస్తి శ్రీ అబ్రహాం కాస్సీ తండ్రి కాస్సీ రాజా రత్నం పేరున కలదు.** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, ఉప్పల్ మండలం, GHMC LBనగర్ సర్కిల్ పరిధిలో బండ్లగూడ వద్ద గల 150 చ.గజాలు లేదా 125.4 చ.మీటర్ల విస్తీర్ణం, సర్వే నం. 30లో ప్లాట్ నం. 34 ఉత్తర భాగం మొత్తం. **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నం. 27, **దక్షిణం:** ప్లాట్ నం. 34 దక్షిణ భాగం మొదటి పార్టీకి కేటాయించబడినది (కాస్సీ కరుణ కుమార్), **తూర్పు:** ప్లాట్ నం. 35, **పడమర:** 30 అ.వెడల్పు రోడ్

**తేది: 12.10.2023** **అధీకృత అధికారి,**
**ప్రదేశం: చర్లపల్లి** **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.**



మన రాష్ట్రం మన పత్రిక
**నమస్తే తెలంగాణ**
**Telangana Today**
FOR LOCAL TO GLOBAL NEWS

పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.

| | | | |
|---|---|---|---|
| అబిడ్స్ | :9182777710 | ఉప్పల్ | :9182777697 |
| అమీర్‌పేట్ | :9182777684 | సికింద్రాబాద్ | :9182777694 |
| చిక్కడపల్లి | :9182777709 | కంటోన్మెంట్ | :9182777695 |
| చార్మినార్ | :9182777275 | కుత్బుల్లాపూర్ | :9182777682 |
| రాజేంద్రనగర్ | :9182777210 | కూకట్‌పల్లి | :9182777681 |
| ఎల్.బి.నగర్ | :9182777707 | శేరిలింగంపల్లి | :9182777746 |
| మలక్‌పేట్ | :9182777693 | తార్నాక | :9182777697 |
| మహేశ్వరం | :9182777703 | మల్కాజ్‌గిరి | :9182777702 |

బంజారాహిల్స్: 8096677689, 9848077857